గౌ।। లోకాయుక్త - ఉపలోకాయుక్త

ఆంధ్రప్రదేశ్ హైదరాబాద్ వారికి.

ఇండస్ట్రీస్ & కామర్స్ (షుగర్) డిపార్ట్‌మెంట్ ఎ.పి హైదరాబాద్ నందు డైరెక్టర్ ఆఫ్ షుగర్ & కేన్ కమీషనర్‌గా పనిచేయుచున్న శ్రీయల్ మురళి గారి కార్యాలయము ఎ.పి షుగర్ కేన్ (రెగ్యులేషన్ ఆఫ్ సప్లై & పర్చేజ్) యాక్ట్ & రూల్స్ 1961 ప్రకారం విధులు నిర్వహించవలసియున్నది. అందుకు విరుద్దముగా నిర్లక్షముగా వ్యవహరించి జమా - ఖర్చులు ఆడిట్ కొన్ని సంవత్సరములుగా ఎ.సి.సి / ఇ.ఓ.యస్‌లు నిర్వహించక పోయినప్పటికి రాష్ట్రములోని వారి దిగువ కార్యాలయములకు సంవత్సరము 1కి షుమారు రూ.9,00,00,000/-లు బడ్జెట్ ఆమోదించి నిధులు ఖర్చుచేయుటకు అనుమతులు జారీ చేసియున్నారు. డైరెక్టర్ ఆఫ్ షుగర్ & కేన్ కమీషనర్ పర్యవేక్షన లోపం వలన అధికారులు అవినీతికి, అధికార దుర్వినియోగమునకు, నిధులు దుర్వినియోగమునకు పాల్పడి వ్యక్తిగత లబ్ది పొందుచున్నారు.

గౌ।। లోకాయుక్త జడ్జిమెంట్ ఉత్తర్వుల నెం.3011/1994, తేది.06.01.1995 ప్రకారం చెఱకు అభివృద్ధి మండళ్ళు ప్రభుత్వ నిర్వహణలో గాని, ప్రభుత్వ సంస్థలుగా పరిగణించబడవని కమీషనర్ ఆఫ్ షుగర్ & కేన్ కమీషనర్ వారు ఆర్.సి నెం.10786/98/యమ్, తేది.12.11.1998 ఉత్తర్వులు జారీ చేసినారు. గౌ।। న్యాయస్థాన ఉత్తర్వులకు భిన్నముగా ప్రభుత్వ ఉద్యోగులుగా విధులు నిర్వహించుచూ జీత భత్యములు పొందుచూ, పంచదార కర్మాగారముల యాజమాన్య ప్రతినిధులతో లాలూచి పడి చెఱకు అభివృద్ధి మండళ్ళ నిధులు కోట్ల రూపాయల దుర్వినియోగము చేయుచున్నారు.

1) ఇండస్ట్రీస్ & కామర్స్ (షుగర్) డిపార్ట్‌మెంట్ వారు వాహనముల కొనుగోలుకు ఏవిధమైన నిధులు మంజూరు చేయకుండానే [నిధులు దారి మళ్ళించి] ప్రభుత్వ వాహనము కొనుగోలుకు రూ.30,00,000/-లు ఖర్చుచేసినారు. ఎ) ఎ.పి.37.ఎ.యక్స్.5573, తణుకు బి) ఎ.పి.05.బి.యస్.5837, సామర్లకోట, సి) ఎ.పి.03.ఎ.క్యూ.0733, చిత్తూరు, డి) ఎ.పి.16సి.కె.4737, ఉయ్యూరు, అసిస్టెంట్ కేన్ కమీషనర్ల పేరుతో వాహనములు కొనుగోలు చేసినారు.
2) ప్రభుత్వ వాహనముల ఫ్యూయిల్ & మెంటీనెన్ కొరకు ట్రజరీ ద్వారా ఏవిధమైన చెల్లింపులు జరుపకుండా వాహనము ఒక్కింటికి సం।।నకు రూ.70,000/-లు ఖర్చు చేయుచున్నారు.
3) ప్రభుత్వ వాహనముల డ్రైవర్ల నియామక ఉత్తర్వులు లేకున్ననూ వాహనములను కొన్ని సంవత్సరములుగా వినియోగించుచూ సం।। ఒక్కింటికి ఒకొక్క డ్రైవరునకు రూ.2,50,000/-లు కొన్ని సం।।లుగా చెల్లించుచున్నారు.
4) ఎ.సి.సి & ఇ.ఓ.యస్ ట్రజరీల నుండి ఏవిధమైన చెల్లింపులు లేకుండానే సెల్‌ఫోన్, టెలిఫోన్, ట్రం కాల్ సం।। ఒక్కింటికి రూ.16,000/-లు చెల్లించుచున్నారు.
5) ఎ.సి.సి & ఇ.ఓ.యస్ కార్యాలయము ఎ.సి, బ్రాడ్ బ్యాండ్ & ఫ్యాక్స్ మెంటీనెన్స్ కొరకు ఏవిధమైన ప్రభుత్వ నిధులు మంజూరుకాకుండానే ఒకొక్క కార్యాలయమునకు రూ.45,000/-లు ఖర్చు చేయుచున్నారు.

6) అతిథి గృహము, గెస్ట్ చార్జీలు కార్యాలయము ఒక్కింటికి రూ.5,000/-లు ఖర్చు చేయుచున్నారు.

7) ఎ.సి.సి & ఇ.ఓ.యస్ ఉపయోగించు ఎ.సి.లు, కంప్యూటర్‌లు, జిరాక్స్ మిషన్లు, ఫ్రిజ్‌లు తదితర ఎలక్ట్రికల్ సామాన్ల కొనుగోలుకు, కరెంటు బిల్లు చెల్లించుటకు సం॥ ఒక్కింటికి ఒకొక్క కార్యాలయమునకు రూ.55,000/-లు చెల్లించుచున్నారు.

8) ఎ.సి.సి & ఇ.ఓ.యస్ కార్యాలయము ఉపయోగించు స్టేసనరీ కొనుగోలుకు సం॥ కార్యాయలము ఒక్కింటికి రూ.7,000/-లు ఖర్చు చేయుచున్నారు.

9) ఎ.సి.సి & ఇ.ఓ.యస్‌లు ప్రభుత్వ వాహనములు లేనిచోట సొంత వాహనములకు ఆయిల్ కొనుగోలుకు నెల ఒక్కింటికి రూ.6,000/-లు ఖర్చుచేయుచున్నారు.

10) 1 నుండి 9 వరకు ఖర్చుచేయు నిధులకు ఇండస్ట్రీస్ & కామర్స్ (షుగర్) డిపార్టుమెంట్ వారి నిధులు మంజూరు లేకుండా, ట్రజరీ ద్వారా చెల్లింపులు లేకుండా, ఆడిట్ జరుపకుండా షుగర్ కేన్ యాక్టు 1961 ఉత్తర్వులకు భిన్నముగా పర్యవేక్షణ చేయవలసిన అధికారులు (కంచె చేను మేసే సామెతలా) వ్యక్తిగత లబ్ధిపొందుతూ గౌ॥ లోకాయుక్త ఉత్తర్వుల ప్రకారం చెఱుకు అభివృద్ధి మండళ్ళు ప్రభుత్వ నిర్వహణలో గాని, ప్రభుత్వ సంస్థలుగా గుర్తించబడవని గౌ॥ న్యాయస్థానమునకు ఆపాదించి కోర్టు ధిక్కరణకు, ఉత్తర్వుల ఉల్లంఘనకు పాల్పడియున్నారు.

11) 1 నుండి 10 వరకు సంబంధిత నిధులు జమాఖర్చులు ఆడిట్ నిర్వహించిన (ఎ.జి ఆడిట్) అధికారులు గుర్తించకపోవుట, అభ్యంతరములను వ్రాతపూర్వకముగా యిచ్చి తదుపరి ఆడిట్ నందు తగు చర్యలు తీసుకొనకుండుట వలన నిధులు దుర్వినియోగం కాబడుటకు ఆడిట్ అధికారులు కూడా కారకులైనారు.

12) ఆర్.సి నెం.3381/2003/యమ్, తేది.07.04.2003 కమీష్నర్ ఆఫ్ షుగర్ & కేన్ కమీషనర్ వారి ఉత్తర్వులకు భిన్నముగా చెఱుకు అభివృద్ధి మండలి నందు పనిచేయు ఉద్యోగులకు ఎ.సి.సి & ఇ.ఓ.యస్‌లు వారి ఇష్టానుసారము అర్హత లేని వారికి ప్రమోషన్లు యిచ్చుట, నిబంధనలకు విరుద్దముగా బదిలీ చేయుట ద్వారా కమీష్నర్ కార్యాలయము అవినీతికి అధికార దుర్వినియోగమునకు పాల్పడుచున్నారు.

13) ఆర్.సి నెం.3381/2003యమ్, తేది.07.04.2003 కమీష్నర్ & షుగర్ & కేన్ కమీషనర్ వారి ఉత్తర్వులకు భిన్నముగా పనిచేయు కొందరు ఉద్యోగులకు ఇష్టానుసారము జీతములు చెల్లించి మరికొందరుకు తక్కువ జీతభత్యములు చెల్లించి ఉద్యోగుల మధ్య వేతన వివక్షతకు కమీషనర్ కార్యాలయము పాల్పడుచున్నది.

14) చెఱుకు అభివృద్ధి మండలి నిధులు ఎ.సి షుగర్ కేన్ యాక్టు 1961 జి.ఓ.యమ్.యస్ నెం.255, తేది.23.12.2009 ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం (గతములోను, ప్రస్తుతము) చెఱుకు అభివృద్ధి మండళ్ళకు నిధులు సమకూర్చుచున్నారు. అందలి ఉద్యోగుల నియామక ఉత్తర్వులు షుగర్ డిపార్టుమెంట్ వారు చేసి సర్వీసు రిజిష్టర్లు నిర్వహించియున్నారు. ఆర్.సి నెం.10786/98/యమ్, తేది.12.11.1998 ఉత్తర్వుల ననుసరించి సర్వీసు రిజిష్టర్లు తొలగించుటకు కమీష్నర్ కార్యాలయము ఉత్తర్వులు జారీ చేసి ఉద్యోగుల సర్వీసు నియమావళి హక్కులకు భంగము కలిగించినారు.

15) ఎ.సి.సి & ఇ.ఓ.యస్ పలు అవకతవకలకు పాల్పడుటపై వివిధ ప్రభుత్వ శాఖలు విచారించి తగు చర్యలు తీసుకొనవలసినదిగా డైరెక్టర్ ఆఫ్ షుగర్ & కేన్ కమీషనర్ వారికి తగు ఆదేశములు జారీ చేసియున్నప్పటికి ఉద్దేశ్యపూర్వకముగా డైరెక్టర్ ఆఫ్ షుగర్ & కేన్ కమీషనర్ శ్రీయల్ మురళి నిర్ణీత గడువులోపల చర్యలు తీసుకొనకపోవుటవలన అధికారులు అవనీతికి పాల్పడుటకు అవకాశము కల్పించి లబ్ది పొందియున్నారు.

ఎరువులు, పురుగు మందులు, వ్యవసాయ పనిముట్లు, ఎడ్లబండ్లు, పశువుల మందులు, ఆయిల్ ఇంజన్లు, సబ్ మెర్సిబుల్ మోటార్లు, పి.వి.సి పైపులు మొదలగున్నవి కొనుగోలుచేయుటకు కంపెనీల నుండి కొటేషన్ కాల్‌ఫర్ చేయకుండుట, కంపారిటీవ్ స్టేట్‌మెంట్ వేయకుండుట, పర్చేజ్ ఆర్డరు లేకుండా కొనుగోలు చేయుట, ఇన్‌వార్డు, డిస్పాచ్, స్టాక్ రిజిష్టర్లు సక్రమముగా నిర్వహించక పోవుట వస్తువుల కొనుగోలు నాణ్యత ప్రమాణాలు పాటించక పోవుట పర్యవేక్షించవలసిన డైరెక్టర్ ఆఫ్ షుగర్ & కేన్ కమీషనర్ అవనీతి అధికారులకు ప్రోత్సహించుట వలన రైతుల సొమ్ము కోట్ల రూపాయలు నిధులు దుర్వినియోగమునకు కారకులైనారు.

కావున పై విషయములపై విచారించి దుర్వినియోగము కాబడిన నిధులు జమచేయుటకు తగు చర్యలు తీసుకొని డైరెక్టర్ ఆఫ్ షుగర్ & కేన్ కమీషనర్ శ్రీయల్ మురళి విధుల నిర్వహణ నుండి తొలగించి బాధ్యులపై చట్టప్రకారం తగు చర్యలు తీసుకొని గతములో గౌ॥ న్యాయస్తానము లోకాయుక్త జారీ చేసిన ఉత్తర్వులు నెం.3011/1994, తేది.06.01.1995 పున:సమీక్షించవలసినదిగా కోరుచున్నాను.

పై విషయములు అన్నియు యదార్ధములు అని ధృవీకరించుచున్నాను.

ఫిర్యాదు దారుడు

J. Kondala Rao

RLAD VUYYURU <521165>
A RN662374256IN
Counter No:1,OP-Code:PA5
To:THE HON;BLE LOKAYUKT,AND UPA LOKAYUKTA
HYDERABAD, PIN:500063
From:J KONDALA RAO , VUYYURU
Wt:770grams,
Amt:215.00 ,18/01/2016 ,13:16
<<Track on www.indiapost.gov.in>>

भारतीय डाक India Post

Printed by Om Art Print ✆ 0866-2578333

225/16/B/D5 16-6-16

Tel. / Fax.23211743
/By ~~R.P.A.D /By .Special.M~~ — O.P

P.Dayakar Reddy,
REGISTRAR.

Institution of A.P&,Telangana lokayukta,

Basheerbagh, Hyderabad.

LR.DIS.NO. 225/2016/B1/LOK/ 2184 /2016 DT: 29.02.2016.

To

The Commissioner&
Director of Sugarcane Department,
Sugar Bhavan,
Fathemaidan Road,
Hyderabad.

Sir,

Sub: - Sub: - I/o. A.P. Lok Ayukta, Hyderabad - C.No.225/2016/B1 – Complaint field by Sri J.Kondala Rao, Krishna District Call for report - Regarding.

*****

As directed by the Hon'ble Lokayukta vide orders dt.17.02.2016 in complaint No.225/2015/B1, I am to enclose herewith a copy of order for submission of your report in duplicate to this Institution before 16.06.2016 positively.

The Matter stands posted to **16.06.2016** at 10.30 AM

The receipt of this letter with its encloses may please be acknowledged.

Yours faithfully,

REGISTRAR

Encl:
Copy of complaint.
No. of Sheets ( 52 ).

**Copy to Complainant (O.P.)**
Sri Kondala Rao,
S/o.Venkaiah,
D.No.7-1/B1/F4,
Sowbhagya Nagar Colony,
Uyyuru post,
Krishna District